# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

-సిపిఎం కార్యదర్శి పులికంటి రమేష్

**మాడ్గుల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పెంచిన గ్యాస్‌ధరలను వెంటనే తగ్గించాలని మాడుగుల మండల సిపిఎం కార్యదర్శి పులికంటి రమేష్ డిమాండ్‌చేశారు. మండలంలోని నాగిళ్లలో నిరసనతెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పెంచిన గ్యాస్‌ధరలు తగ్గించాలని దేశవ్యాప్త పిలుపులోభాగంగా సిపిఎం ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్‌చౌరస్తాలో గ్యాస్‌సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలుతగ్గుతుంటే భారతదేశంలో బిజెపి మోడీప్రభుత్వం ప్రజలపై భారాలుమోపేవిధంగా గ్యాస్‌పై రూ.50ధరలుపెంచడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉచితసన్నబియ్యం అంటూనే మరోపక్క ఇలాంటి గ్యాస్‌ధరలుపెంచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. మళ్లీ కట్టెలపొయ్యిమీద వంటచేసుకునేపరిస్థితిని బిజెపి తీసుకువచ్చిందన్నారు. గ్యాస్‌ధరలుతగ్గించాలని, లేనిపక్షంలో ప్రజలుగుణపాఠంచెప్తారని కేంద్రప్రభుత్వాన్నిహెచ్చరించారు.







## రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

## వార్త

# కులం, మతం కన్న దేశమే మిన్న

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి

**మొయినాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతార్త:**

కులం, మతం కన్న దేశమే మిన్న అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి అన్నారు, గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తాలో మొయినాబాద్ మండల సిపిఐ కార్యాదర్శి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు మార్చి 23, భగత్‌సింగ్ వర్ధంతినుండి ఏప్రిల్ 14, డా.బిఆర్ అంబేద్కర్‌జయంతివరకు రాజకీయ ప్రచారాన్ని నిర్వహించాలన్న పిలుపులోభాగంగా అంబేద్కర్‌చౌరస్తాలో సిపిఐ మండలసమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షుడు జి.అంజయ్య, మహిళాసంఘం వడ్ల మంజుల, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్,సుఖ్‌దేవ్,రాజ్‌గురు లాంటి అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగంచేశారని,కులం,మతంకన్నా దేశంమిన్న అన్నారు.కార్యక్రమంలో పులగల మల్లేష్,రాములు,పాండుగౌడ్,శివ,బోనాలప్రభాకర్,మల్లమ్మ,రాములమ్మ,ఎల్లమ్మ పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో భోజనంచేసిన అదనపు కలెక్టర్

-పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, నాయకులు, అధికారులు



సన్నబియ్యంతో సామూహికభోజనంచేసిన జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ తదితరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

బాబగూడలోని దళితవాడలోని ఓ ఇంట్లో సన్నబియ్యంతో వంటచేసిన భోజనాన్ని సామూహికంగ అందరితో కలిసి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, పలువురు నాయకులు, అధికారులు చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలోని దళితవాడలోని లబ్దిదారులు మేడి నర్సమ్మ, రామయ్యల ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రేషన్ సన్నబియ్యంతో వంట చేసిన భోజనంను పౌరసరఫరా అధికారులతో, నాయకులు, అధికారులతో కలిసి జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి చేశారు. ఈసందర్భంగా జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రేషన్‌షాపుల ద్వారా రేషన్‌కార్డుదారులకు పేదలకు పంపిణీ చేస్తుందన్నారు. సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం పేదలు కూడ సన్నబియ్యంతో భోజనంచేయాలన్న ఆలోచనతో రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యంను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. దీనిలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రేషన్‌షాపులద్వారా పేదలకు సన్నబియ్యం పేదలకు అందించటానికి కాంగ్రెస్‌ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని అందజేస్తుందన్నారు. దేశంలోనే రేషన్‌ద్వారా సన్నబియ్యం పంపిణీచేయటం ద్వారా ఇతరరాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శమని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యంను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌యాదవ్, జిల్లా పౌరసరఫరాల సంబంధిత అధికారులు, పలువురుమాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలుకేంద్రాల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు

-జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్‌కు సంబంధించిన వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐకెపి, పిఎసిఎస్, మెప్మా, డిసిఎంఎస్, సిఇఓ లు, ఎపిఎం లు, సిసి, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్‌లకు సన్నాహక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రబీసీజన్ ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ, సిఎంఆర్ వరి కొనుగోలు కేంద్రాలను ఈనెల 15నుండి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని, వరి కొనుగోళ్ళపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తరలించేవిధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. జిల్లాలో 128 వరి కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 11 కేంద్రాలు సన్నాలు, 117 దొడ్డురకాలు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలన్నారు. సుమారుగా, 90,000 మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 10,000 మెట్రిక్ టన్నుల సన్నరకం వరి వస్తుందని, ఏప్రిల్ చివరివారము వరకు వరి వచ్చేసూచనలు ఉన్నందున ముందస్తుగానే సెంటర్లు ఓపెన్ చేస్తునట్లు తెలిపారు. ఐకెపి సెంటర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగితుందని, ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ప్లెక్సీ ఏర్పాటుచేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమశాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొత్త గన్ని బ్యాగులు పాత గన్ని బ్యాగులు వేరువేరుగా ఉంచాలి. టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులు వారి ఆధార్ కార్డు నమోదు చేయాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డియస్ఓ మోహన్‌బాబు, డియం సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఏ శ్రీనివాస్. డిసిఎంఎస్ శ్యామ్‌రెడ్డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి ఇంట్లో సన్నబియ్యం

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**కడ్తాల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

ప్రభుత్వం పంపిణీచేస్తున్న సన్నబియ్యం పథకంద్వారా ఇకపై ప్రతిపేదవాడి ఇంట్లో సన్నబియ్యం వంట ఉంటుందని, సన్నబియ్యంతోవండిన అన్నం సంతోషంగా లబ్దిదారులు కుటుంబసభ్యులతో కలిసి తింటున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని కోంగ్రీగాని బోడ్‌తండాలో తెల్లరేషన్‌కార్డు లబ్దిదారుల ఇంట్లో గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనరసింహ, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ ముంతాజ్‌బేగం, ఎంపిడివో సుజాతతోకలిసి ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండినభోజనం చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిపేదవాడి కడుపునింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బిచ్చనాయక్, నాయకులు అద్దాల రాములుగౌడ్, చేగురి వేంకటేశ్, బిక్కునాయక్, యాదగిరిరెడ్డి, సత్యంయాదవ్, రాజేష్, భాను, పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

-చిన్నారులతో ఫుడ్‌బాల్ ఆడిన సిఎం

**రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** యంగ్ ఇండియానే తమ బ్రాండ్ అని, దేశంలో ఎక్కడాలేనివిధంగా యంగ్‌ఇండియా పోలీస్‌స్కూల్ మనరాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్‌స్కూల్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో యంగ్‌ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ, యంగ్‌ఇండియా అకాడమీ ఏర్పాటుచేస్తామన్నారు.ఒలింపిక్స్ లో సౌత్‌కొరియా30గోల్డ్‌మెడల్స్ గెలిచిన విషయం గుర్తుకుచేశారు. ఇండియా ఒక్క గోల్డ్‌మెడల్ కూడా గెలవలేదు అన్నారు. అందుకే యవత క్రీడలలోరాణించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యంగ్‌ఇండియా పోలీస్‌స్కూల్ లో స్టాఫ్‌రూమ్స్, తరగతిగదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి చిన్నారులతో సరదాగా కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. ఐటిశాఖ, రంగారెడ్డి ఇంచార్జ్‌మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీస్‌డిపార్ట్మెంట్ నిర్వహణలో భాగంగా దేశప్రజలకు భద్రత కల్పిస్తూ, భద్రతను కాపాడే అంశంలో ప్రాణాలకు తెగించి విధి నిర్వహణలో పూర్తిస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి అండగా ఉండాలని, వారిపిల్లలకు అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతోకూడిన నాణ్యమైనవిద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, దయానంద్, ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, డిజిపి జితేందర్, శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్, కాలే యాదయ్య, అనిల్‌రెడ్డి, యంగ్ ఇండియా స్కూల్ సొసైటీ వైస్‌ప్రెసిడెంట్ సి.వి.ఆనంద్,



చిన్నారుతో ఫుట్‌బాల్ అడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

ఉన్నతాధికారులు, యంగ్‌ఇండియా స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలకు మందులు అందుబాటులో ఉంచాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



పేషంటుతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కోట్‌పల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త;**

గర్భవతులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం కోట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలు నిర్వహించాలని వైద్య అధికారి మాధవీలతకు సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు కావల్సిన ఐరన్,క్యాల్షియం,విటమిన్ మందులను అందిస్తూ వాటిని తప్పనిసరిగా వాడేవిధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో కావల్సిన అవసరాలపై ఆరాతీశారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకునేందుకు ఫ్యాన్లు అందజేస్తామన్నారు. ఆసుపత్రిలో వచ్చిన పేషంట్లను ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్ పారదర్శకంగా జరగాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం రిజిస్ట్రేషన్లుపారదర్శకంగా,అవినీతిరహితంగా, సులువుగా, తక్కువసమయంలో ప్రజలకు మెరుగైనసేవలు అందించేందుకు స్లాట్‌బుకింగ్‌పద్ధతిని ప్రవేశపెట్టిందని మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాపరిధిలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు పరుస్తున్న ప్రక్రియను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజలు వారికి అనుకూలమైన తేదీ, సమయాన్ని, రిజిస్ట్రేషన్.టిఎల్ఎఎన్‌జిఎస్ఎ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్లకు వచ్చేవిధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కొన్నిసబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రక్రియలోభాగంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ద్వారా నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ విధానాన్ని కలెక్టర్ వివరంగా పరిశీలించారు. ఇందులోభాగంగా ఈరోజు ఎన్ని స్లాట్స్ బుక్ అయ్యాయని కలెక్టర్ సబ్‌రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. స్లాట్‌బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతుందని ఆన్‌లైన్‌లో క్షుణ్ణంగాపరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెబ్‌సైట్ మాడ్యుల్స్‌ను ఆన్‌లైన్ ప్రక్రియలో దశలవారీగా ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్స్, ఆన్‌లైన్ ఫోటో, స్కానింగ్‌చేసేవిధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ స్వామి పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లాకలెక్టర్ గౌతమ్ పాల్గొన్న సబ్‌రిజిస్ట్రార్, తహసీల్దార్

# తహసీల్దార్ కార్యాలయంలో వసతులు ఏర్పాటుచేయాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీచేసి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్తు మరమ్మతులతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లాకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేసారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఫైల్స్, రికార్డుగదిని కలెక్టర్ పరిశీలించారు. పహాణీల స్కానింగ్ ప్రక్రియ పూర్తిచేశారా అని అడిగితెలుసుకున్నారు.కార్యాలయంలో అవసరాలమేరకు సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా తహసీల్దార్‌కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల ఉపాధినిమిత్తం ఏర్పాటుచేసిన స్టాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించి కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాసుకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డిఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# మీ శక్తికిమించి వైద్యం చేయొద్దు

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

ధన్వంతరీ గ్రామీణ వైద్యులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పోగొట్టుకోవద్దని, శక్తికిమించి వైద్యంచేసి అభాసుపాలు కావద్దని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్‌నగర్ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘం భవనంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎంపిలు ఎట్టి పరిస్థితుల్లో పరిధిదాటి వైద్యం చేయవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి అత్యవసర సమయాల్లో వైద్యంచేస్తున్న ఆర్ఎంపిలపై గ్రామాల్లో మంచినమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని పరిధిదాటి వైద్యంచేసి పోగొట్టుకోవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని ప్రభుత్వ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని కోరారు. డబ్బులకు ఆశపడి రిస్క్‌తోకూడిన వైద్యంమాత్రం అందించవద్దని తెలిపారు. గతంలోజరిగిన ఉదంతాలు పునరావృతంకాకుండా జాగ్రత్త పడాలనికోరారు. త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వైద్యులతో ధన్వంతరి గ్రామీణవైద్యులబృందంతో ఉమ్మడిసమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ధన్వంతరి గ్రామీణవైద్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వ అధికారులు, డిఎంఅండ్‌హెచ్‌వో ఆదేశాలను తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఇలాంటిసంఘటనలు ఏవైనాజరిగితే ప్రభుత్వం తనపని తాను చేసుకుపోతుందని, ఇక చట్టాలు కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణవైద్యులసంఘం అధ్యక్షుడు సిద్ధాపూర్ రాజు, గ్రామీణవైద్యులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్, హాజరైన గ్రామీణ వైద్యులు

# పిహెచ్‌సికి భూమి కేటాయింపు



భూమి కేటాయింపు పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్

**దుద్యాల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పక్కా భవననిర్మాణానికి 10గుంటల భూమిని కేటాయించినట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. గ్రామశివారులోని 252సర్వేనెంబర్‌లోగల 10గుంటల ప్రభుత్వ భూమిని హెల్త్ డిపార్ట్మెంట్ ఏఈ వికారాబాద్‌కి స్వాధీన పరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్‌కుమార్, సర్వేయర్ మహేష్, ఏఈ వివేక్, తహసీల్దార్ కార్యాలయసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య రాకుండా కృషిచేస్తాం




ఫకీర్‌టెక్యాలో బోర్ తవ్వకాన్ని పరిశీలిస్తున్న పావని, మహేశ్‌గౌడ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

వేసవికాలంలో ప్రజలకు మంచినీటికి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘనాపూర్ ఫకీర్‌టెక్యాలో గురువారం ఆమె బోర్ తవ్వకాన్ని పరిశీలించారు. వేసవిలో నీటిసమస్యను అధిగమించేందుకు గతంలో మున్సిపల్ పాలకవర్గంలో తీర్మానంచేసి నిధులు మంజూరుచేయించడం జరిగిందన్నారు. ఫకీర్‌టెక్యాలో నీటికి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ నుంచి అధికారులు బోర్ వేయిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగావాడుకోవాలని నల్లాలనుంచి నీరు పోకుండా ఆన్‌ఆఫ్‌లు ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీసర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ వార్డు సభ్యులు బానావత్ కిషన్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, బానావత్ నరేశ్‌నాయక్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



డిఏవోకు వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు

**తాండూరు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

మాతాశిశు ఆసుపత్రిలో పసిపాప వైద్యంవిషయంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చట్టపరమయినచర్యలుతీసుకోవాలని కెవిపిఎస్ జిల్లాప్రధానకార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్‌చేశారు. గురువారం కెవిపిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పసికందుకు వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తాండూర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డిఏవో సందీప్‌కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కెవిపిస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, ఎస్సి,ఎస్టి, బిసి మైనార్టీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ, తాండూరుపట్టణంలో నిన్న మాతాశిశు ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే పసికందు చనిపోయిందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్నపిల్లలకు, పేదప్రజలకు సరైన వైద్యం చేయడం లేదు, పేదప్రజలు ప్రభుత్వాసుపత్రికి చిన్నచిన్న రోగాలువస్తేకూడా హైదరాబాదులోని గాంధీ, ఉస్మానియాహాస్పిటల్స్‌కు పంపిస్తున్నారన్నారు. జిల్లాకలెక్టర్ ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రినిసందర్శించి, బాధ్యులపై చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో కెఎన్‌పిఎస్‌లక్ష్మప్ప, పూలే, అంబేద్కర్ సంఘం నాయకులు రఘుపతి, కెవిపిఎస్‌నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహా పాదయాత్ర

**షాద్‌నగర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

శక్తివంతమైన భారత్ నిర్మాణంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో చౌడమ్మగుట్టనుంచి యాదగిరిగుట్టవరకు జరుగుతున్న బిజెపి మహాపాదయాత్ర మూడోరోజుకు చేరుకుంది. ఎర్రని ఎండ బిజెపికార్యకర్తలను ఆపలేకపోయిందన్నారు.గురువారం పాదయాత్రలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిపాల్గొన్నారు. మీలాంటి కార్యకర్తలే బిజెపి బలము,భవిష్యత్తు అని కొనియాడారు.పాదయాత్రద్వారా ఇంటింటా బిజెపిధ్వని చేర్చుతామన్నారు.

